A Journal of the Telecom Workers of Andhra Pradesh

Price : 5/-

# Telespark

Vol No. 2 &3 EDITOR : K. ANJAIAH June/July - 2011

## గుర్తింపు లేని యూనియన్‌ల ఎడల యాజమాన్య వివక్షత - అభివృద్ధికి విఘాతం



**కామ్రేడ్ కె. అంజయ్య,**
**సర్కిల్ కార్యదర్శి**
**NFTE - AP Circle, Hyd.**
**సెల్: 9441441377**

బి.ఎస్.ఎన్.ఎల్. సంస్థలో గత ఆరు సంవత్సరాలుగా గుర్తింపు లేని యూనియన్ల ఎడల యాజమాన్యం అవలంభిస్తున్న వివక్షత సంస్థ అభివృద్ధికి విఘాతంగా మారిన విషయం రుజువైనది. సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులందరికి సమాన అవకాశాలను కల్పించడంలోను, సర్వీసుల అభివృద్ధిలో పాలు పంచుకొనే అవకాశాన్ని విస్మరించటం ద్వారా మరియు గుర్తింపు సంఘం ఒత్తిడులకు తలొగ్గటం వలన అభివృద్ధి తిరోగమన దిశలో పయనిస్తుంది. నాన్-ఎగ్జిక్యూటివ్ యూనియన్‌లలో గుర్తింపు యూనియన్ అంటే మెజారిటీ సభ్యులు గల గుర్తింపు యూనియన్ అని, అందువలన దానికి కొన్ని సౌకర్యాలు కల్పించబడ్డాయి. అందులో ఒకటి, సంప్రదింపుల కమిటీలలో (కౌన్సిల్) సభ్యులను నియమించుకోవటం, ఆయా పరిధులలోని నేషనల్- సర్కిల్- జిల్లాలలోని సభ్యుల కామన్ సమస్యలను చర్చించి, నిర్ణయాలు తీసుకోవటం అనేవి. కౌన్సిల్‌లలో తీసుకోబడిన నిర్ణయాలు ఉత్తర్వులు రూపంలో విడుదల చేయబడి, అందరి ఉద్యోగులకు సమానంగా అమలు కావాలి. అంతేకాని, వ్యక్తిగత సమస్యలు, మరియు రోజువారీ యాజమాన్య పాలనా విషయాలలో జోక్యం చేసుకోవటానికి, అదుపు అజ్ఞలను చేయటానికి గుర్తింపు సంఘానికి హక్కు లేదు అనే విషయాన్ని యాజమాన్యం గుర్తించని కారణంగా, ఉద్యోగులు వివక్షకు గురికాబడి, తీవ్ర నిరాశకులోనైన పరిస్థితి ఏర్పడినది. తద్వారా సర్వీసుల అభివృద్ధి, విస్తరణలకు తీవ్ర విఘాతం ఏర్పడి, పోటీలో వెనుకబడి పోవటం జరుగుతున్నది. నెలవారీ స్టాఫ్ మీటింగుల ద్వారా, నూతన ప్యాకేజీలు, స్కీములు వగైరా ఉద్యోగులకు ముఖ్యంగా పబ్లిక్‌తో నిత్యం సంబంధాలు కల్గి ఉన్న టెలికం మెకానిక్ ఉద్యోగులకు తెలియపర్చి, చైతన్యం చేయాల్సిందిగా కార్పోరేట్ ఉత్వర్వులు ఉన్నను, అమలుకు నోచుకోని పరిస్థితి ఏర్పడినది. గుర్తింపు సంఘం కూడా ఈ బాధ్యతను విస్మరించింది. గత మాసంలో పాటించిన **"కస్టమర్ డిలైట్‌మంత్"** కూడా మీటింగులకు, ప్రకటలకు మాత్రమే పరిమితం అయినది. క్షేత్రస్థాయిలో ప్రభావితం చేయబడలేదు. కారణం- ఒకవైపున నాన్-ఎగ్జిక్యూటివ్ ఉద్యోగులను, ట్రాన్స్‌ఫర్ పాలసీకి విరుద్ధంగా అక్రమ బదిలీలతో ఇబ్బందులకు గురిచేస్తూ, మరొకవైపు "కస్టమర్ డిలైట్‌మంత్" పాటించమని చెప్పటం ఎలాంటి ఫలితాలను ఇవ్వలేదు అనేది నగ్నసత్యం.

గత ఆరు సంవత్సరాలులో అన్ని స్థాయిలలోని అధికారులు వాస్తవ పరిస్థితిని, మరియు వారి విజ్ఞతను మర్చిపోయి. గుర్తింపు సంఘ నాయకులు ఏది చేపితే, అదే రూలు అనే పరిస్థితితో వ్యవహరిస్తున్న కారణంగానే సర్వీసుల విస్తరణ, అభివృద్ధి దారుణంగా కుంటుపడి, సంస్థ నష్టాల బాటలోనికి వెళ్ళిందనేది గుర్తించాలి. సమిష్టి కృషి యొక్క అవసరాన్ని యాజమాన్యం గుర్తించకుండా, 50 శాతానికి పైగా ఉద్యోగులు సభ్యులుగా ఉన్న గుర్తింపులేని సంఘాలను, అంటరాని వాటిగా పరిగణిస్తూ, ఆ సంఘాలకు, వాటి నాయకులకు, తమ అభిప్రాయాలను, సలహాలను చెప్పటానికి కూడా అవకాశం కల్పించని కారణంగా, ఏకపక్ష, నియంతపాలన ఏర్పడి, దుష్పలితాలు పుట్టుకొస్తున్నాయి. నూతన ట్రాన్స్‌ఫర్ పాలసీ ద్వారా బదిలీలను పాటిస్తే, బదిలీలు ఈ సర్కిల్‌లో వేల సంఖ్యలో జరిగేవి కావు మరియు కోట్ల రూపాయలు టి.ఎ./టి.జి. రూపంలో సంస్థకు నష్టం వచ్చేదికాదు. సంవత్సరంలో సగం రోజులు అక్రమబదిలీల పర్వంతో, కార్మిక అశాంతితోనే గడిచిపోతున్నా, యాజమాన్యం తన విధానాన్ని మార్చుకోక పోవటం విచారకరం.

కావున ఇప్పటికైనా, అన్ని స్థాయిలలోని అధికారులు, తమ వైఖర్ని మార్చుకొని, యాజమాన్య బాధ్యతలను గుర్తించి, బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ, కార్పోరేట్ ఆఫీసు, ఉత్తర్వులను పాటిస్తూ, గుర్తింపు సంఘ నాయకులకు సరండర్ కాకుండా, గుర్తింపు లేని సంఘాల ఎడల వివక్షతను తొలగించుకొని, సమిష్టి కృషితో, సంస్థను నష్టాల బాట నుండి రక్షించే చర్యలు చేపట్టుతారని ఆశిస్తున్నాం.

నావికుకి నైపుణ్యం వుంటే, గాలివాటం అలల తాకిడి కూడా అనుకూలంగానే ఉంటాయి.

# బిఎస్ఎన్ఎల్ నందు వి.ఆర్.ఎస్. ప్లాను అమలు చేయటానికి డి.పి.ఇ. చేసిన సిఫార్సులు - ముఖ్యాంశాలు

- BSNL లోని (Man - Power) ఉద్యోగులను, ఎగ్జిక్యూటివ్ మరియు నాన్-ఎగ్జిక్యూటివ్‌లను తగ్గించటానికి (Rationlization) వి.ఆర్.యస్. స్కీమును అమలు చేయాల్సి ఉంది.
- ఇన్‌ఫ్రాస్ట్రక్షరు మెయిన్ టెనెన్సు ఖర్చులు తగ్గించుకోవటానికి మరియు మిగులు ఆస్తులను (బిల్డింగులు / స్థలాలు) పెట్టుబడుల క్రిందకు మార్పు కోవటానికి, తద్వారా విఆర్‌యస్ అమలు.
- DPE గైడెన్సు ప్రకారం వి.ఆర్.యస్. స్కీము అమలుకు కావాల్సిన ఫండు బడ్జెట్ నుండి సమకూర్చుకోవాల్సి ఉంది.
- ప్రస్తుత పరిస్థితుల రీత్యా వి.ఆర్.యస్.స్కీము BSNL లో అమలుకు కావాల్సిన మొత్తాలను, లీవు ఎన్-క్యాష్‌మెంటు సహా DOT భరించాల్సి ఉంటుంది.
- DPE రెండు రకాలైన వి.ఆర్.యస్. స్కీములను ప్రతిపాదించింది.

**వి.ఆర్.యస్. స్కీము - ఆప్షన్ నెం.1**

ఎ. పరిహారము ఉద్యోగి పూర్తి చేసిన ప్రతి సం॥నకు 35 రోజులు జీతము మరియు మిగిలిపోయిన సర్వీసుకు 25 రోజులు జీతము చొ॥న ఉంటుంది. ఈ పరిహారము మొత్తం 25 వేలు లేదా 250 రోజులు జీతం, ఏది ఎక్కువగా ఉండే దాన్ని పరిగణలోనికి తీసుకోవాలి.

బి. జీతం అనగా బేసిక్ మరియు డి.ఎ. మాత్రమే పరిగణలో ఉంటుంది.

సి. వేజ్ రివిజన్ ద్వారా వచ్చిన బకాయిలను వి.ఆర్.యస్. పరిహార మొత్తాలతో కలపకూడదు.

డి. వి.ఆర్.యస్. అమలు నాటికి, నిల్వ ఉన్న లీవుకు మాత్రమే నగదు పరిహారం ఉంటుంది. బోనస్ స్కీము ప్రకారంగానే బోనస్ ఉంటుంది.

## వి.ఆర్.యస్.స్కీము - ఆప్షన్ నెం.2

(ఎ) ఈ స్కీము 55 సం॥లు వయస్సు నిండిన ప్రతి ఉద్యోగి వి.ఆర్.యస్.కు ఆప్షన్ ఇవ్వవచ్చును.

(బి) ఈ స్కీము ఆకర్షణీయంగా తయారు చేయటానికి గాను

❋ ఆప్షన్ ఇచ్చిన ఉద్యోగికి, సాధారణ రిటైర్‌మెంటు నాటికి వచ్చే ఇంక్రిమెంట్లను, నోషనల్ ఇంక్రిమెంట్లుగా ఇవ్వబడును. అవి ఎలాంటి ప్రమోషన్లు, నోషనల్ ఇంక్రిమెంట్లుగా ఇవ్వబడును. అవి ఎలాంటి ప్రమోషన్లు అనగా పోస్టు బేసిడ్ / టైంబౌండు వగైరాలతో సంబంధం లేకుండా వి.ఆర్.యస్.అమలు చేసే సమయానికి ఉద్యోగి ఉన్న పే-స్కేలు నందు మాత్రమే ఇవ్వబడును. ఉదా॥ 56సం॥ వయస్సు నిండిన ఉద్యోగి వి.ఆర్.యస్. ఆప్షన్ ఇస్తే 3 అదనపు ఇంక్రిమెంట్లు మాత్రమే ప్రస్తుత స్కేలు నుండి ఇవ్వాలి. వి.ఆర్.యస్.క్రింద రిటైర్ అయ్యే నాటికి, స్టాగ్నేషన్ ఇంక్రిమెంట్లు ఉన్నచో వాటిని కలుపుకోవాలి.

❋ నోషనల్‌గా ఇవ్వబడిన వాటిని, పెన్షనరీ బెనిఫిట్, కొరకు మరియు లీవు-ఎన్-క్యాష్‌మెంటు కొరకు కలుపుకోవాలి.

❋ ఉద్యోగి వి.ఆర్.యస్.ఆప్షన్ ఇచ్చిన నాటికి మిగిలిపోయిన సర్వీసునకు బి.యన్.యన్.యల్, పెన్షన్ కంట్రిబ్యూషన్‌ను డాట్‌కి చెల్లించాల్సిన అవసరం లేదు.

❋ ఎలాంటి పరిమితులు లేకుండా (ఒపెన్ అల్) నాన్-ఎగ్జిక్యూటివ్ / ఎగ్జిక్యూటివ్ ఉద్యోగులందరికీ ఈ విఆర్‌యస్ స్కీము వర్తిస్తుంది.

- కాని మేనేజ్‌మెంటు ఎలాంటి కారణం తెలుపకుండా, ఉద్యోగి యొక్క విఆర్‌యస్ అప్లికేషన్‌ను తిరస్కరించవచ్చును.
- పై తెల్పిన వి.ఆర్.యస్. స్కీముల ప్రతిపాదనలను (Stake holders) ప్రభుత్వం మరియు యూనియన్లు / అసోసియేషన్లతో చర్చించి నిర్ణయం చేయాల్సి ఉన్నది.

# రిట్రెంచ్‌మెంట్‌కు క్రొత్త భాష్యమే VRS స్కీము

ప్రభుత్వ సరళీకృత విధానాల అమలులో భాగంగానే ఖర్చులు తగ్గించుకొనే నెపంతో, ప్రభుత్వ రంగ సంస్థలలో ఉద్యోగులను కుదించే వి.ఆర్.యస్.ప్యాకేజీలను ప్రభుత్వ ఎత్తుగడగా, ప్రవేశ పెట్టే ప్రయత్నాలను కొనసాగిస్తుంది. కొన్ని యూనియన్లు కొంతమంది నాయకులు కూడా ఈ స్కీముల మైకంలో పడిపోయి వాటిని ప్రచార చేయటం వలన ఉద్యోగులలో తికమక ఏర్పడుతుంది.

కేవలం ఉద్యోగులను తొలగించే ఉద్దేశంతో ప్రతిపాదించే ఇలాంటి ప్రభుత్వ స్కీములను యూనియన్లు వ్యతిరేకించి, వాటి యొక్క దుష్ఫలితాలను యూనియన్లు ప్రచారం చేయని కారణంగానే ఉద్యోగులను ఈ స్కీములకు ఆప్షన్‌లు ఇవ్వటాన్ని నిలువరించ లేకపోతున్నాయి. మేనేజ్‌మెంటు ఎప్పుడైతే బలవంతంగా వి.ఆర్.యస్.స్కీముల ద్వారా ఆప్షన్‌లను కోరుతుందో, అప్పుడు యూనియన్లు వాటికి వ్యతిరేకంగా చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది.

**- నవంబరు 2002 - సి.పి.యం.పార్టీ కోర్ కమిటి నిర్ణయం**

# VRS ప్లాన్ తయారుకు DOT ఆదేశం

కనీసం 50వేలు మంది వరకు ఉద్యోగులకు వర్తించే విధంగా, VRS ప్లాన్‌ను తయారు చేయవలసినదిగా ప్రభుత్వ

రంగ సంస్థ అయిన BSNL ను DOT ఆదేశించింది. అందుకయ్యే 4వేలు నుండి 5వేల కోట్ల వరకు ఖర్చు DOT ఆర్థిక సపోర్టు ఉంటుందని తెలియచేసింది. సంస్థలో పనిచేసే 2 లక్షల 80వేల మంది ఉద్యోగులలో సుమారుగా 50 వేలమంది రాబోయే 4/5 సంవత్సరములలో రిటైర్ కాబోతున్నారు. (BRPSE) బ్యూరో ఆఫీసు పబ్లిక్ సెక్టార్ ఎంటర్‌ప్రైజెస్, గతంలో చేసిన సిపార్సుల భాగంలోనే BSNL లో VRS ప్లాన్ ప్రవేశపెట్టున్నట్లుగా కంపెనీ సియండి శ్రీ ఆర్‌కె ఉపాధ్యాయ తెలియజేశారు. ఉద్యోగుల సంఖ్యను లక్ష వరకు తగ్గించాలనిచేసిన శ్యామ్ ఫిట్రో డా సిఫార్సుల అమలుగా కూడా దీన్ని భావించవచ్చు. BSNL ఏర్పాటు చేసిన నాటి నుండి మొదటిసారిగా 2009-10 ఆర్థిక సంవత్సరానికి గాను, సంస్థ 1,823 కోట్లు నష్టాన్ని రిజిష్టరు చేసింది. ఈ ఆర్థిక సం॥ 2010-11 కు నష్టం అంచనా, రెండు వేల 500 కోట్లు ఉండవచ్చు. ఉద్యోగుల సంఖ్యను తగ్గించే ఎలాంటి ప్రతిపాద అయినను, ఉద్యోగ సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి.

బిజినెస్ స్టాండర్డ్ -వార్త

ప్రభుత్వం గాని, BSNL గాని ఉద్యోగుల సంఖ్యను తగ్గించే వి.ఆర్.యస్. రూపంలో చేసే ఎలాంటి ప్రతిపాదన అయినా NFTE తీవ్రంగా వ్యతిరేకరిస్తుంది. వాలంటరీ రీప్లేస్‌మెంట్ స్కీమును ప్రవేశపెట్టడం ద్వారా స్కిల్స్‌వర్కర్లను సంస్థలోకి ఉద్యోగ కుటుంబాల నుండి రిక్రూట్ చేసుకోవాలని డిమాండ్ చేస్తుంది. ఆ మేరకు ఏప్రిల్ 15,16 తేదీలలో భోపాల్ లో జరిగిన నేషనల్ కార్యవర్గ కమిటీలో తీర్మానం చేయడమైనది.

## దిగజారిపోతున్న నాన్ - ఎగ్జిక్యూటివ్ ఉద్యోగుల స్థితిగతులు

ఒక వైపు సంస్థ ఆర్థిక పరిస్థితి సంవత్సరం, సంవత్సరానికి దిగజారిపోతుంది. మరొకవైపున ఉద్యోగులను చైతన్య పరచి నష్టాలను అరికట్టాల్సి ఉండగా మేనేజ్‌మెంట్, గుర్తింపు యూనియన్ ఒత్తిడులకు లొంగి, నాన్ - ఎగ్జిక్యూటివ్ ఉద్యోగులను అక్రమ, అన్యాయ బదిలీలతో వేధిస్తూ మానసికంగా ఇబ్బందులకు గురిచేస్తుంది. బదిలీలలో జరిగే వివక్షత, ఉద్యోగులలో న్యూనతకు దారితీస్తున్నది. పనిచేసే స్టేషన్‌లలో కనీస వసతులైన త్రాగునీరు, శానిటరీ వసతులు మరియు అవసరమైన పనిముట్లను సమకూర్చటంలో మేనేజ్‌మెంటు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంది. పని సంస్కృతిని స్వార్థంతో ఆరు సంవత్సరాల నుండి దిగజార్చిన, గుర్తింపు యూనియన్, వర్కర్లను మభ్యపెట్టే విధంగా JAC ఆధ్వర్యములో మే నెలను కష్టమర్ డిలైట్ మంత్‌గా పాటించాలనే పిలుపునిచ్చి, కేవలం ప్రకటనలకు మీటింగులకు పరిమితం అయిన విషయం మనకందరికీ తెలిసినదే.

TA/OTA మెడికల్ బిల్లులు చెల్లింపులు నిరాకరించబడుతున్నాయి. పోరాడి సాధించుకున్న బోనస్‌కు ఇక కాలం చెల్లినట్లే. ఇవన్నీ ప్రశ్నించే అమాయక ఉద్యోగులకు గుర్తింపు యూనియన్ ఇచ్చే జవాబు - జీతాలు వస్తేచాలు అనేది. సంస్థలో ఉద్యోగుల స్థితిగతులు క్షీణించకుండా చూడాల్సిన బాధ్యత నుండి గుర్తింపు యూనియన్ తప్పించుకోరాదు.

## బిఎస్ఎన్ఎల్‌కు బదిలీ చేయకుండా తన స్వాధీనంలోనే ఉంచుకున్న ఎ.పి. సర్కిల్ ఆస్తులు

నిబంధనల ప్రకారంగా DOT / DTS ఆస్తులను BSNL సంస్థకు బదిలీ చేయాల్సి ఉంది. కాని ఆర్టికల్ 145, అధికారాలను ఉపయోగించుకొని కొన్ని సర్కిల్స్‌లో ఎంచుకొన్న ఆస్తులను, భవనాలను డాట్ బదిలీ చేయకుండా ఉంచుకొంటూ తేది. 19-04-2011న ప్రెసిడెన్సియల్ ఉత్తర్వులను విడుదల చేసింది. ఆయా భవనాలు, ఆస్తుల ఇక మీదట కంట్రోలర్ ఆఫ్ కమ్యూనికేషన్ ఎకౌంట్సు ఆఫీసుల (CCA) వినియోగానికి ఉపయోగించబడతాయి. DOT కంట్రోల్ నందు ఉంటాయి. స్టాఫ్ క్వార్టర్స్ అలాట్‌మెంటు కూడా CCA కంట్రోల్‌లో ఉంటాయి. ఎ.పి. సర్కిల్ హైదరాబాద్ నందు BSNL కు బదిలీ చేయకుండా ఉన్న ఆస్తులు వివరాలు.

1. బి.యస్.యన్.యల్. భవనము - ఆదర్శనగర్, హైదరాబాద్
2. ఇండిపెండెంట్ హౌస్సేస్ - జూబ్లిహౌస్, హైదరాబాద్
3. టెలిఫోన్ ఎక్స్ఛేంజి - జూబ్లిహిల్స్, రోడ్ నెం.66, హైదరాబాద్
4. ఆస్మాల్‌మహల్ P&T క్వార్టర్స్ - ఖైరతాబాద్, హైదరాబాద్
5. టెలికం క్వార్టర్స్- కందసాయిలైన్- కోఠి, హైదరాబాద్
6. టెలికం క్వార్టర్స్- సరూర్‌నగర్, హైదరాబాద్

## డొనేషన్లు

కామ్రేడ్ డి.పార్ధసారథి చౌదరి, టిఎస్ఓ, విజయవాడ తన రిటైర్‌మెంటు (28-02-2011) సందర్భంగా యూనియన్ ఎడల తనకున్న ఆపేక్ష, విశ్వాసంతో యూనియన్ అభివృద్ధిని కాంక్షిస్తూ, బ్రాంచి జిల్లా, సర్కిల్/ఆలిండియా యూనియన్లకు రూ.7000/- డోనేషన్ ఇచ్చియున్నారు. వారికి సర్కిల్ యూనియన్ కృతజ్ఞతలు తెలియచేస్తుంది.

## CORRESPONDENCE

**Transfer Policy in r/o. Non Executive Staff – Clarification – Reg.**

It is understood that an understanding is reached between the circle management and recognised union on 04-06-2011 on the issue of transfer policy as detailed below:

I. If the official gives an option for foregoing his TA / TG ((Transfer Grant) for both ways, he will be brought back to his original station on completion of 2 years period.

2. For tenure places (Where tenure place are notified), existing transfer policy will continue.

3. Priority will be given for the officials who have given declaration for foregoing TA/Transfer Grant.

4. If sufficient options does not come, the existing procedure as per the Transfer Policy will continue.

5. If the official was transferred with TA/ Transfer Grant and does not want to forego his TA/ Transfer Grant, the existing transfer policy procedures will continue.

6. The officials transferred recently can also avail this facility by repaying the TA/Transfer Grant already paid to them, forego his future TA/TG by giving a declaration and such officials will be brought back on completion of 2 years.

7. Union has also requested that the left over transfer cases of 2008 and 2009 shall be

considered sympathetically to be brought back and CGMT agreed to issue orders to that extent.

All the above issues on which understanding is reached (except item 2) are in **violation of the transfer policy and they exploit the weakness of the workers who are committed to the welfare of their family members.** It may not stop with the repayment of TA and Transfer Grant but also force the management **to auction certain identified stations like cellular fancy numbers** either for transfer or for retention at such stations. It tarnishes the image of the BSNL if TA/Transfer Grant already paid some years back is recovered since it is not prevailed in any one of the PSU's/Departments. Moreover, the demand for such requests cannot be controlled. At present in most of the SSA's, more than 100 requests are pending and in one SSA, the request registered during 2000 year is not being considered so far though the request made during March 2011 is being considered because of un scientific methods being adopted by the General Managers violating the policy guide lines / decisions already taken (first come first serve).

Therefore, we reiterate that the guidelines be implemented in its true spirit and if any omissions or commissions are noticed, **the same may be got rectified by the competent authority who made such policy decision and therefore, we submit that the Circle Management or General Managers are not competent to modify or clarify the policy guidelines framed by corporate office the competent authority BSNL Board.**

We, therefore, request that the General Managers (SSA Heads) may be advised to apply their mind on the following salient features of transfer policy dated 07-05-2008 and as amended from time to time and to implement them in its true spirit without any violation / deviation.

1 General Principles of Transfer Policy: (Para 6 (a) as amended on 13-08-2008) Transfers shall be undertaken for meeting the shortages and service demand for difficult / unpopular area postings, requests from employees posted on tenure / hard tenure stations and others.

(a) Though, the Head of the Circle has identified the unpopular / hard station/stations, the General Managers failed not only to identify the shortages / requirement but also responsible for keeping acute shortages in some stations / exchanges by transferring, the staff for the reasons best known to them and at the behest of the recognised union.

(b) The requirement / surplus should have been assessed and transfers should have been issued during March / April 2011 as per transfer policy (Para 6 (b)). Therefore further such transfers should be deferred for this year.

2. (a) Seat / Section tenure for non executive staff except SSA tenure to circle cadre, shall be four years (Para 13 (ii) / for circle cadre, SSA tenure shall be twelve years. Therefore, **there is no station tenure to non executives.** However, for transfer to unpopular stations identified by the Head of Circle, the tenure period is two years. Therefore, the transfers of non executives (except circle cadre) from one station to another station are not within purview of the transfer policy.

(b) The UP (West) Circle vide their Letter No.WPW/ Adi-nn-69-009/BSNL HQ/SR/2007/ 45, dated 01-09-2008 has erroneously / purposefully mentioned seat / station instead of Seat / Section while seeking the clarification. It is rediculous to seek a clarification misrepresenting the facts of the transfer policy. The clarification given by BSNL Corporate Office vide Letter No.250-07/2007-PERS-111. dt.27-11-2008 should be read in that context only. This is very clear from Para 2 of the said letter which states.

**"With regard to tenure, the provision of revised transfer policy issued by the restructuring department vide its Letter No.6-1/2007-Restg., dt.07-05-2008 and subsequent modification vide letter of even number dt.13-08-2008 may be referred to.**

**Where there is no station tenure, the computation of longest stay for all streams of Sr TOA's taken together does not arise.**

But, for posting to tenure stations for two years (Para 13 (iv) and for transfers within Seats / Section it may be computed. But, a modification also to that effect to transfer policy is required from the competent authority of the corporate office.

3. (a) Request transfer within recruiting unit shall normally be considered after completion of 2 years at a particular station. Transfer after two years on request shall be at company's cost. If the transfer is due to personal reasons within two years, this will be at the cost of employees (Para 13 (c)).

(b) But, there is no provision to post substitutes to consider the requests as envisaged in Para 13 (iv) for tenure station. In other words, the requests are to be considered against vacancies only. It is clearly clarified by the Corporate Office vide Letter No.250-7/2007-Pers-III, dt.29-10-2009 endorsed vide your office Letter No.TA/STB/ Transfer Policy / Correspondence / 08 / 30, dt.31-10-2009, otherwise, **modification to the transfer policy should be issued by the competent authority of the Corporate Office to post substitutes.**

(c) As our **circle union has protested against irregular posting of substitution that too on pick and choose method, suitable instructions were issued vide your office** Letter No.TA/STB/BSNL.Trf. Policy/NE/2007, dt.28-06-2008 to bring all the officials who were transferred either on deployment or as substitutes to consider request transfers on completion of two years as per the then circle policy and that minimum number of Substitutes be posted in their places. Similar orders also were issued on 19-04-2010 and 22-04-2010. But these orders have not been implemented so far. Moreover, mass scale transfers are being contemplated by General Managers.

4. Hence we suggest that:

(a) The staff required for each Station / Exchange / Section / Seat and surplus should be assessed by 31st December 2011 and proposals for gainful deployment of surplus staff, sharing of shortages and even distribution of staff should be circulated to all by end of February 2012 and the transfer orders be issued during March / April of 2012 as per transfer policy. Transfers on this account during this year should be stopped and the staff should not be penalized for the indifferent attitude of the General Managers.

(b) All the officials transferred either on deployment or substitutes and completed two years of stay should be retransferred back to their choice of places immediately by posting minimum staff in their places- These officials also should be assured of transfer back to their choice of station after two years. TA / Transfer grant should not be denied to them and the transfer policy in this regard should be adhered to (Para 6 (c)) **if the management wants to deny the TA/Transfer Grant, the officials may be brought back within two years of their stay and no separate orders are required.** All the officials posted as substitutes are either on pick and choose method or violating the transfer policy. So, they should not be denied of TA/ Transfer Grant, and they should not be forced to accept the transfer without TA/Transfer Grant.

(c) The requests for transfers are increasing day by day because of threat of transfer to far off places by violating the transfer policy and this fear should be got eliminated from their minds by implementing the transfer policy in its true spirit.

In this connection, we request you to give an opportunity for us to meet and discuss our views before taking a final decision.

**BSNL Non-Executive Transfer Policy: Irregular postings of substitutes violating transfer policy.**

**NFTE/AP/Trfs - Policy/2011/6/13 dt. 19.06.2011**

In continuation of our letter of even No. dated 14/6/2011 we are enclosing herewith the file notings of Corporate Office, New Delhi and copy BSNL New Delhi Lr. No. 250-7/2007-Pers-III dated 08/10/2009 obtained under RTI Act regarding clarification sought to consider request posting of substitutes to consider request transfers are enclosed herewith for kind information.

The Corporate Office, New Delhi has clearly clarified vide para 3 said letter necessary action may be taken in the light of transfer policy issued on 07-05-2008 and 13-08-2008 for the clarification required by the CGMT AP Hyderabad.

Therefore postings of substitutes to consider request transfers to stations other than tenure station can not/ should not be posted.

Therefore the request transfers are to be considered as per the wait list against existing vacancies.

As already requested vide our letter dated 14/ 6/2011 **all the substitutes posted during the last 3 to 4 years may kindly be repatriated back with TA & TP to their choice places.** Any deviations to the above policy, the Corporate Office, New Delhi has to modify the transfer policy.

Be pleased to consider with kind regard.

Copy to:

1) Chairman & Managing Director, BSNL Corporate Office, New Delhi for information & n/a pl.
2) The Chief General Manager, Telecom AP Circle for information & n/a pl.
3) Com. General Secretary, NFTE-BSNL, New Delhi for information & n/a pl.
4) All Circles Secretaries Workers Alliance for information & n/a pl.

## LETTERS FROM MANAGEMENT

**Implementation of financial measures to control expenditure**
**CGMT No.BGT.105/Control Over Expenditure 2010-11, dt, Nov. 20, 2010**

Please find enclosed herewith D.O. letter No, 16-542009-B dated 3.11.2010 BSNL Corporate Office, New Delhi and letter No,TNBGT/CD/Corr/2008-101121 dt.1-11-10 CGMT AP Circle, Hyderabad and letter No.TA/BGT/CD/Gorr/2008-10/119 dated 28.10 -10 PGM (Finance) % GGMT AP Circle, Hyderabad for your reference and efforts to be follow these instructions as far as possible. However, in order to reduce expenditure, the following measures may be taken immediately to control the expenditure

1. Sanction of Temporay advance will be limited to Rs.10,000/- by DGMs and 15000/- by GMs.

2. Exercise of delegation of financial powers to all the officers will stand revised as above. This will be applicable up to the level of DGMs ie. Group B officers will be exercised by Group-A officers (STS) and Group-A (STS) officers delegate be exercised by DGMs (JAG), AMs and GMs will however continue to have delegation of powers subject to other limits as stated in this letter.

No Over Time will be sanctioned to any official, except under unavoidable cirumstance which will be approved by the respective GMs level unit in charge

The expenditure on business development, marketing and advertisements stopped till further orders, in general. Exceptional cases may however be approval of PGM.

The expenditure on Departmental vehicles running, power and fuel charges curtailed by 10%. The unit in charges may make suitable strategy towards this. In charges will make necessary review and regulation of working number different time of the day where multiple lifts are available in the building.

6. Not more than one news paper and no magazine shall be subscribed at any officer the level of DEs, except for PR Unit of PGM's office.

7. No sanction of any conveyance chrges by any officer lower than of JAG rank.

8. Reduction of expenditure by 50% on supply of Tea to the officer up to the level.

9. Pooling of vehicles during office hours is to be resorted to. Respective GMs has to take necessary action, under intimation to GM (HR)

These orders shall come into force with immedidate effect.

**Non- Executive Promotion Policy (NEPP) for employees in the IDA pay scales of NE-1 to NE-10 of Bharat Sanchar Nigam Limited. Clarification thereof.**

**REF: This Office letter of even no. dated 04/03/2011.**

**BSNL No.13-2-2010-TE Dt :04-05-2011**

Kindly refer to this Office letter of even no. dated 04/03/2011, vide which it has been clarified that the extra increment granted vide BSNL C.O. letter No. 27- 8/2003-TE-11 (I) dated IS/ 1 1/2003 comes under the concession given by BSNL in relation to BCR/Gr. IV and if an official opt for his erstwhile promotion policy viz. OTBP/BCR/Gr. IV, the extra increment is not to be granted for one year to him prior to his retirement.

2. After issuance of the aforesaid clarification, it has come to the notice of this Office that in sornt Circles/ Units, the aforesaid clarification has been some, interpreted as if the extra increment given in all cases after 01 / 10/2000 has to be withdrawn and accordingly these Circles/Units are resorting to the recovery of the amount already given to the employees due to the grant of this extra increment in BCR Gr. III.

3. In this connection, it is clarified that vide Para 5.2 of NEPP Order dated 23/03/2010, it has already been stipulated that the cases settled prior to the issue of this Order, need not be reopened unless the employee himself opts for this Non-Executive Promotion Policy.

4. Accordingly, it is reiterated that the cases of granting of extra increment in BCR Gr. III to the non-executive employees settled before 23/03/2010 need not be reopened and accordingly there is no need for resorting to the recovery from these employees, if these employees opt for continuing in the OTBP/BCR/ Grade-IV promotion policy.

5. However, in the cases of the non-executive employees, who have been granted the extra increment in BCR Gr. III, opt for NEPP, then these employees may be regulated as per the option given by these employees in Option Form-II, under Para 6. 4 of NEPP Order dated 23/03/2010. If these employees opt to avail their first upgradation as per NEPP by forgoing the extra increment granted to them under OTBP/BCR/Grade-IV Schemes, then action may be taken in accordance with the clarification given vide point no. 1 of this Office letter of even no. dated 20/08/2010.

6. It is therefore, requested that immediate necessary action for implemenation of Non-Executive Promotion Policy (NEPP) in accordance with the aformentioned clarification.

7. This issues with concurrence of BSNL Finance.

**Timely settlement of retirement benefits cases.**
**BSNL No.40-29/2009-Pen(B) Dt.05-02-2010**

I am directed to refer to DOT letter No.7-1 /2009/TA-1/1 7 dated 26-11-2009 (Copy enclosed) wherein it has been intimated that BSNL Circles are *not taking keen interest in early/timely settlement of retirement cases and* there is huge pendency of retirement cases in various circles.

2. It is, therefore, requested that necessary instructions may be issued **to concerned SSA Head to give top priority to retirement benefits cases.** It is further requested to observe the instructions for timely submission of pension papers to CCA offices and attend meetings organized by CCAs for prompt settlement of the cases as the CCA office has pointed out that due to non-cooperation by SSAs, pendency of pension cases is not decreasing.

3. Dir. (HR), BSNL has taken a serious note of the lapse on the part of our SSA heads and has desired that such incidents be avoided in future.

*4. You are, therefore, requested to issue suitable*

*instructions to all* SSA heads to extend their full co-operation to the CCA and prompt compliance may be given to the points raised in Account Enfacement by CCAs so that pendency of pension cases is brought to minimum possible. Any lapse in future will be viewed seriously and suitable action will be initiated against defaulting officers.

**Items for discussion in the Circle / Local Councils - Regarding**

**BSNL No. BSNL/39-2/SR/2007 Dt.2.8.07 CGMT Hyd.No. BSNL / AP/Circle Counicl Meeting / BSNLEU/KW dated 20-08-2007.**

It has been brought to the notice of Corporate Office that in some Circle Council meetings, issues which have a negative bearing on the recognised unions are deliberated.

2. Under the consultative mechanery set up prevalent in BSNL the recognised representative union of non-executive employees has been given the right to take up the issues / grievances of its members which of course is not available to the non-recognised unions. **This does not prevent the non-recongsised unions from making any references to the management. In fact, the issues taken up by the non-recognised union, which the management feels of some significance can be considered and appropriate action taken without giving a formal, reply to the non-recognised union, Futher, the BSNL Management still reserves the right to make any formal communication to any non-recongnised union, if felt necessary.**

**3. The field units are accordingly advised not to take up issues in the Circle/ Local Councils which have negative bearing on the non-recognised unions functioning in BSNL.**

**Modification in policy for provision of Concessional Broadband connection to the below JAG level employees in BSNL at their residence.**

**BSNL No.2-06/2005-PHA Dt.03.06-2011**

The Management Committee of BSNL board in its 96'", Meeting held on 4th may, 2011 decided to mo&y the policy for provision of Concessional Broadband connect'on to below JAG level BSNL employees **at** their residence.

The revised policy is as follows.

a) Since presently 60% discount on rental is being offered on the residential broadband connection (under limiteo plan of Rs. 250/-) to BSNL employees below JAG level, the same discou'il (60% on rental) may be offered in BB Home UL 499 plan (256 Kbps unlimited, monthly rental Rs. 499/-) or in any other plan as opted by BSNL employee below JAG level in BSNL area subject to a maximum limit of Rs. 300/- per month. (for example a rebate of Rs, 240/- in a plan for which monthly rental is Rs. 400/)

b) Concessional broadband connection to HSNL employees in MTNL area may be allowed under any tariff plan chosen by the individual and the concession wil' be restricted to monetary equivalent of the concession of Rs. 150i- pm only as per the existing scheme.

c) All other charges including charges for modern etc. will be borne by the employee. 0) All other terms and conditions of circular no.21f2008-PHA dtd. 24.09.2008 of the policy remain unchargacl.

These instructions will come in force -with immediate effect.

**Field Training for Broadband provisioning & Maintenance.**

**BSNL No.64-178/2011-BBO/Trg. Dt.14.06-2011**

Ref: 64-79/2010/BBO/Misc dated 29/03/2011

With reference to above referred letter, all field units were asked to conduct a survey on existing Broadband customers and send a complied report to this office. On analysis of reports received from some circles, it is observed that in maximum cases, more than 2-3 visits is required by BSNL staff for installation of broadband'. This lends credence to the fact that staff working in broadband sections is not properly trained. ft is also understood that, in the onventional way of training, the objective of training is not fulfilled due to non –imparting of the training to correct staff/officials of Broadband. To fulfill objective of training following steps are suggested:

1. Staffs working for broadband in field units may be identified under following categories which have to be trained:

**Level of line-staff/labor etc:** 5 persons may be identified for different outdoor section of each SSA. The persons selected should be actually working in BB provisioning& broadband maintenance and may have the potential to be computer survey. They should take training in broadband provisioning-indicating physical connectivity, Modem settings & Computer basics related to Broadband.

- **Level of TTAs:** All TTAs working in Broadband section should take training in broadband installation and repairing of Broadband fault. , CPE configuration, Modem settings etc.
- **Level of JTOs/SDEs:** All SDOs/JTOs working in Broadband sections should be trained in Broadband maintenance & operation. They may take training in Broadband & Access Network etc.,

Trouble shooting in Broadband, Multiply Broadband Components, Computer networking etc.

Circle Broadband coordinators may collect the nomination from SSAs as per above category and take necessary action to impart training to nominated staffs in each SSA. CTTCs/DTTCs can be utilized necessary for this training &. if need be, people in DTTC can be first trained at higher level training centers.

The list of trained officials including names, contact numbers, designation, Date of training, present place of posting of the official may be sent at email-broadbandbsnlco(i4).v-iiiail.com and faxed to 011-23734052).

**This may be treated as "MOST URGENT"**

# నెల్లూరు జిల్లా యూనియన్‌కు అభినందనలు

నెల్లూరు జిల్లా జనరల్ మేనేజరు గత 2సం॥లుగా కార్పోరేట్ మరియు సర్కిల్ ఆఫీసు ఉత్తర్వులు ఏమీ పాటించకుండా, స్వీయ పరిపాలనా సాగిస్తూ, ఉద్యోగులను భయభ్రాంతులకు గురిచేస్తూ సమస్యల పరిష్కారం ఎడల నిర్లక్ష్యం వహిస్తూ, కార్మిక వ్యతిరేక విధానాలతో NFTE సభ్యులపట్ల కక్ష సాధింపు చర్యలతో, ఛార్జిషీట్లు ఇవ్వటం, HRA లు నిలుపుదల చేయటం. బదిలీలు ఇవ్వటం, సెలవులు మంజూరు చేయకపోవటం, తదితర విధానాల ఎడల, విసుగెత్తిన NFTE జిల్లా యూనియన్ అందోళనకు పూనుకొని మార్చి7వ తేదీన సమ్మె నోటీసు ఇవ్వటం జరిగింది. అయిననూ లెక్క చేయని జనరల్ మేనేజరు, ఒప్పందాలను సైతం అమలు చేయని పరిస్థితిలో **16.05.2011 నుండి నిరవధిక** నిరాహార దీక్షలు చేపట్టింది. ఈ దీక్షలలో కా॥యస్. ఆంజనేయులు, కా॥ సురేంద్రబాబు మరియు కా॥సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు. అన్ని ప్రజా సంఘాల ఉద్యోగులు, మద్దతును తెలియజేసిననూ, జనరల్ మేనేజరు, కనీసం చర్చలకు పిలవటానికి కూడా నిరాకరించారు. నాల్గవరోజున సర్కిల్ యూనియన్ నెల్లూరు జిల్లాకు మద్దతుగా, నిరాహారదీక్షలలో పాల్గొనాలని నిర్ణయం తీసుకొని మొదటిగా చిత్తూరు జిల్లా నుండి సర్కిల్ కార్యవర్గ సభ్యులుగా ఉన్న కా॥రెడ్డెయ్య, మల్లిఖార్జునరావు గార్లతో, నెల్లూరులో నిరాహారదీక్షలలో పాల్గొనేవిధంగా, సర్కిల్ కార్యదర్శి ప్లాన్ చేయటం జరిగింది.

ఆ సమయంలో సర్కిల్ యూనియన్ వత్తిడితో కేంద్ర నాయకత్వం కదిలి, కార్పోరేట్ ఆఫీసులో, సమస్యను వివరించి, DDG (HR) గారితో CGM హైదరాబాద్ వారితో, మాట్లాడించి, సకాలంలో సమస్య పరిష్కారానికి కృషి చేయడం జరిగింది.

నెల్లూరు జిల్లా అందోళనకు మద్దతుగా మేనేజ్‌మెంట్‌పై ఒత్తిడిని పెంచి, సమస్యను పరిష్కరించటం కోసం, సర్కిల్ యూనియన్, అన్ని జిల్లాల కార్యదర్శులను CMD / CGMT / CHQ లకు టెలిగ్రాములు ఇవ్వాలని అదేశించగా, అందుకు స్పందించి వెంటనే అన్ని జిల్లాల కార్యదర్శులు టెలిగ్రాములు ఇచ్చి, సర్కిల్ యూనియన్‌కు తెలియజేయటం జరిగింది. కాని కొన్ని జిల్లాల కార్యదర్శులు, సర్కిల్ యూనియన్ అదేశాలకు స్పందించకుండా, టెలిగ్రాములు ఇవ్వలేదు. ఈ చర్య క్రమశిక్షణారాహిత్యం క్రిందకు వస్తుంది. ఇలాంటి చర్యలు యూనియన్ ఆర్గనైజేషన్‌కు మంచిదికాదు అనే విషయాన్ని జిల్లా కార్యదర్శులు గ్రహించాలి. ఐక్య పోరాటాలు, సమిష్టి కృషి NFTE కి బలం కాగలదు అనే విషయం తెలియనిది కాదు. భవిష్యత్తులో ఇలాంటి పొరపాట్లు జరగవని సర్కిల్ యూనియన్ భావిస్తున్నది.

ఏప్రిల్ నెల తరువాత ఇస్తున్న బదిలీలు పాలసీకి విరుద్ధం. కనుక ఇవ్వటానికి వీలులేదని, తిరుపతిలో NFTE ఇతర యూనియన్‌లను కలుపుకొని, సర్కిల్ యూనియన్ సలహామేరకు ఆందోళనకు సిద్ధంకాగా, ఈ సంవత్సరానికి నిలుపుదల చేయటం జరిగింది.

NFTE ఏలూరు యూనియన్ GM గారికి సమ్మె నోటీసు ఇచ్చి, బదిలీలపై ఆందోళన చేసి సాధించుకున్నది. అదే బాటలో కర్నూలు, అదిలాబాద్, విజయనగరం తదితర జిల్లాలు, సమస్యల పరిష్కారాన్ని కోరుతూ జనరల్ మేనేజర్ల వారికి మెమోరాండం సమర్పించి ఆందోళన చేయడం జరిగింది. కృష్ణా జిల్లా, మచిలీపట్నం బ్రాంచి కార్యకర్తలు, డి.ఇ. గారు జనరల్ మేనేజరు విజయవాడ వారి ఉత్తర్వులను అమలు చేయకుండా, మనవాళ్ళను రిలీవు చేయనందున D.E. గారి వివక్షతను, సహించలేక వారి చాంబరునందు బైఠాయించి, సమస్యను పరిష్కరించుకోగా, ఆ మరురోజు సుమారు 26 మందికి లెటర్లు ఇచ్చి, ఛార్జిషీట్లు ఇవ్వగా, జిల్లా యూనియన్ వాటిని ఎదుర్కొనేందుకు జనరల్ మేనేజరు వార్కి మెమోరాండం ఇచ్చి ఉంది.

ఒంగోలు జిల్లాలో మే 24న తేదిన, బదిలీలు చేయటానికి GM గారు ప్రయత్నించగా NFTE ఇతర యూనియన్లను కలుపుకొని, అందోళనచేసి, వాయిదా వేయించటం జరిగింది.

*BSNL ఉద్యోగులు బ్రాడ్‌బ్యాండ్ రెసిన్షియల్ కనెక్షన్ కొరకు అప్లై చేసుకుంటే, వారికి 60% రాయితీతో బ్రాడ్‌బ్యాండ్ కనెక్షన్ ఇవ్వాలని, కార్పోరేట్ ఆఫీసు, న్యూఢిల్లీ వారి ఉత్తర్వులు నం.64-133/BB/Tariff/10-11/May/09, Dt.16.05.2011 ద్వారా ఇవ్వబడ్డాయి. రాయితీ నెలకు రూ.300/-లకు ఎక్కువగా ఇవ్వబడదు.

BSNL ఉద్యోగుల వివిధ రకాల లోన్లు పొందటానికి ఓరియంటల్ బ్యాంకు అఫ్‌కామర్స్ తేది.06-04-2011 మరియు కెనరాబ్యాంకు తేది.23-02-11న MOU అయినది. MOU కాలపరిమితి 1సం॥ కాలము.

**<u>సర్కిల్ ఆఫ్ ఇయర్ అవార్డులు పొందిన సర్కిల్స్:</u>**

2010-11 సం॥లో ఎక్కువ ఆదాయాన్ని సంపాదించిన క్రింది సర్కిల్స్‌ను సర్కిల్ ఆఫ్ ఇయర్ అవార్డుతో సిఎండి గారు సత్కరించారు.

**కేటగిరి-1:** 2 వేలు కోట్లు పైగా, కర్నాటక టెలికం సర్కిల్
**కేటగిరి-2:** వెయ్యి- రెండు వేల మధ్య -చెన్నై టెలికం సర్కిల్
**కేటగిరి-3:** వెయ్యికోట్లు రెవెన్యూ కలక్షన్ - ఒరిస్సా మరియు హిమాచల్ సర్కిళ్ళు

# Work committee Meetings? జరగటం లేదు?

క్రిందిస్థాయిలో BSNL సర్వీసుల అభివృద్ధికి ఏఏ ప్రాంతాలలో అవకాశం ఉన్నది. విస్తరణకు ఏర్పడుతున్న అవాంతారాలకు కారణాలు తెలియచేయడానికి కొత్తప్రొడక్టుల అమ్మకాలు పెంపుదలకు నిర్ణయాలు తీసుకోవడానికి, మరియు సలహాలు ఇవ్వటానికి యూనియన్ నాయకులతో కలిపి వర్క్స్ కమిటీలు కార్పోరేటివ్ ఆఫీసు ఢిల్లీ ఏర్పాటు చేయటం జరిగింది. ఈ కమిటీలలో 15 శాతం పైగా సభ్యత్వం కల్గిన ఇతర యూనియన్‌ల నుండి ఇద్దరేసి మరియు గుర్తింపు యూనియన్ నుండి ముగ్గురు సభ్యులుగా ఉంటారు. కాని BSNL అధికారులు, ఇలాంటి విషయాలు యూనియన్ నాయకులతో కల్సి చర్చించటానికి చిన్నతనంగా భావించడం వల్లనే వర్క్స్ కమిటీ మీటింగులు జరపకుండ ఉండటం జరుగుతుంది. ఈ మీటింగులు ప్రతినెల జరగాల్సి ఉంది. బాధ్యత కల్గిన గుర్తింపు యూనియన్ కూడా ఈ మీటింగ్‌ల ఎడల అలక్ష్యం ప్రదర్శిస్తూ అభివృద్ధి ఎడల దాని వైఖర్ని రుజువు చేసుకుంటుంది.

## బదిలీలపై ఛీఫ్ జనరల్ మేనేజరు వారి గైడ్‌లైన్స్ - 2011

**CGMT.Hyd.No.TA/STB/GO/BSNL/Trfs.Policy / Corr/09/77 Dt.25-6-2011**

1. జనరల్‌మేనేజర్లు రూరల్ స్టేషన్‌లు / అన్-పాపులర్ స్టేషన్లు అవసరమైన మరియు అన్-మాన్డ్ స్టేషన్‌లు మరియు పెండింగు రిక్వెష్టులు, వాటిని ముందుగా గుర్తించాల్సి ఉంది.
2. TA/TP లేకుండా, ఎవరైనా నాన్-ఎగ్జిక్యూటివ్ ఉద్యోగులు, ఆయా స్టేషన్‌లకు బదిలీలపై వెళ్ళడానికి ఇష్టపడతారో / తెలుసుకోవటానికి ఆప్షన్‌లు పిలవాలి.
3. ఆ విధంగా ఎవరైతే ముందుకు వచ్చి, ఆప్షన్‌లు ఇస్తారో, అట్టివార్కి బదిలీలు ఇచ్చి, ఆయా స్టేషన్‌లలో 2సం॥లు సర్వీసు పూర్తి చేసిన తరువాత సాధ్యమైనంత త్వరలో TA/TP లేకుండా, అతడు కోరుకున్న స్టేషన్‌కు బదిలీ ఇవ్వబడును.

ఇది ఉద్యోగి పైన తెల్పినటువంటి స్టేషన్‌ల బదిలీలను, వార్కి సౌకర్యమైన సమయంలో ఇవ్వబడును. ఇది ప్రయోగాత్మకంగా ఒక సం॥ మాత్రమే ఉంటుంది. ఆ తర్వాత రెవ్యూ చేయబడుతుంది.

ఈ గైడ్‌లైన్స్, మేనేజ్‌మెంటు వెసులుబాటును బట్టి, జిల్లాలో అమలు చేసుకోవాల్సి ఉన్నది.

## వర్కర్స్ అలయన్స్ TU నోటీసు
## తేది. 21-07-2011 ఆందోళన

NFTE వర్కర్స్ అలయన్స్, ఈ క్రింది డిమాండ్లతో మేనేజ్‌మెంటుకు, ట్రేడ్ యూనియన్ నోటీసును ఇచ్చింది.

1. కావాల్సిన పరికరాలైన, కేబుల్స్, డ్రాప్‌వైరు, మోడమ్స్-2, టెలిఫోన్ సెట్స్ వగైరాలను వెంటనే సమకూర్చే చర్యలు గైకొనాలి.
2. Ex కమ్యూనికేషన్ మంత్రి గారైన శ్రీ దయానిధి మారన్ గార్కి అక్రమంగా 321 టెలిఫోన్ లైన్లు మరియు ఐఎస్‌డిఎన్ సమకూర్చిన, SSA/ సర్కిల్ అధికారులపై విచారణ చేపట్టాలి.
3. అన్ని రిజిస్టరు యూనియన్లకు / అప్లికెంట్ యూనియన్లకు కనీస ట్రేడ్ యూనియన్ సౌకర్యాలు కల్పించాలి.
4. సంస్థలో VRS గాని, కంపల్సరీ రిటైర్‌మెంటు స్కీముగాని ఏ రూపంలోనైనా ప్రవేశపెట్టరాదు.
5. అవుట్ సోర్సింగ్ నిలుపుదల చేయాలి.

తేది. 21-07-2011న అన్ని చోట్ల SSA / సర్కిల్ కేంద్రాలలో నల్ల బాడ్జీలు ధరించి, భోజన విరామ సమయంలో నిరసన ప్రదర్శనలు, ధర్నాలు జరపాల్సిందిగా అన్ని జిల్లా కార్యదర్శులను కోరుతున్నాము. వర్కర్స్ అలయన్స్ యూనియన్‌లతో కల్సి కార్యక్రమాన్ని జయప్రదం చేయాల్సిందిగా కోరుతున్నాము.

యాజమాన్యం అప్పటికి ఎలాంటి చర్యలు గైకొనని ఎడల, CHQ స్థాయిలో 'నిరవధిక నిరాహారదీక్ష' కార్యక్రమం చేపట్టడం జరుగుతుంది.

## కేబుల్స్ పాల్టు రిపేరు కొరకు స్పెషల్ టాస్క్‌ఫోర్సు ఏర్పాటు

BSNL లో ఏర్పాటు చేయబడి ఉన్న U/G కేబుల్ చాలా వరకు ఫాల్టుతో ఉండి, నిరుపయోగంగా వదిలి వేయబడి, పనిచేస్తున్న కేబుల్‌తోనే టెలిఫోన్ కన్‌క్షన్‌లను ఇస్తున్న విషయాన్ని గుర్తించిన మేనేజ్‌మెంటు, దాన్ని రిపేరు చేసి, వాడుకలోనికి తీసుకు రావటానికి ప్రతి SSA లో ఒక స్పెషల్ టాస్క్‌ఫోర్సును 5 గురితో ఏర్పాటు చేయటానికి నిర్ణయించటమైనది.

Lr.No.7-12/2004 - PHM (Ptn) 17/5/2011

## బిఎస్ఎన్ఎల్ఇయు చెన్నైలో నిలువునా చీలిపోయింది

కేంద్ర నాయకత్వ, అప్రజాస్వామిక విధానాలు, ఒంటెత్తు పోకడలను నిరసిస్తూ, ఒక పెద్ద గ్రూపు చెన్నై సర్కిల్‌లో నంబూదిరి యూనియన్ నుండి చీలిపోయి. కొత్త యూనియన్‌ను **"బి.ఎస్.ఎన్.ఎల్. డెమొక్రటిక్ ఎంప్లాయిస్ యూనియన్"**గా ఏర్పాటు చేసుకున్నారు. మొదటి సమావేశంలో కా॥ పి. ఆనందంగార్ని, జనరల్ సెక్రటరిగా ఎన్నుకొన్నారు.

## నిధులు లేక నీరసించిపోతున్న BSNL EMRS

NFTE గుర్తింపు కాలంలో BSNL ఉద్యోగులు వరప్రసాదిగా పొందిన BSNL EMRS సౌకర్యం, రాబోయే కాలంలో కొనసాగుతుందా! అనే భయందోళనలు ఉద్యోగులలో నెలకొని ఉన్న పరిస్థితి నేడు ఉంది. దానికి కారణం అనేక జిల్లాలలో ఉద్యోగులు గుర్తింపు హాస్పిటల్స్ నందు చికిత్స పొందిన తాలూకు, మెడికల్ బిల్లులు సంవత్సరాలుగా చెల్లింపులకు నోచుకోకుండా, పెండింగులో వున్నాయి. ఆ హాస్పిటల్స్ మన ఉద్యోగులకు క్రెడిట్ సౌకర్యంతో చికిత్స చేయడానికి నిరాకరిస్తున్నాయి. హాస్పిటల్స్‌తో కుదిరిన MOU లో తప్పనిసరిగా ఉద్యోగులకు ఆయా ఆస్పత్రులు చికిత్స చేయాలనే నిబంధన లేని కారణంగా, ఉద్యోగులకు చికిత్స నిరాకరించబడుతుంది. అతి ముఖ్యమైన ఆరోగ్య, వైద్య సౌకర్యాలకు నిధులు విడుదల చేయని మేనేజ్‌మెంట్‌మీద ఎలాంటి ఒత్తిడిని గుర్తింపు యూనియన్ తేలేకపోతుంది. ఇంకోవైపున అధికారులు విలాసవంతమైన సౌకర్యాలు అనుభవిస్తూ, విదేశీయాత్రలు చేపట్టూతూ ఎంజాయ్ చేస్తుంటే, వారికి నిధులు ఎక్కడ నుంచి వస్తున్నవి అనే ప్రశ్న వేయవలసిన బాధ్యతగల గుర్తింపు యూనియన్ సైలెంటుగా ఉంటుంది. ఈ పరిస్థితి చూస్తుంటే "పొమ్మనలేక పొగ పెట్టినట్లుగా" ఉంది

## స్టాఫ్ గ్రీవెన్స్ సెల్ మూతపడ్డాయా?

ఉద్యోగుల సమస్యలు సకాలంలో పరిష్కరించటంలో ఇబ్బందులు కలిగినప్పుడు వాటిని పరిశీలించి, పరిష్కరించటానికి, జిల్లా స్థాయిలో GMTD ఆఫీసులో AGM స్థాయి అధికారిని, గ్రీవెన్స్ సెల్ అధికారిగా నియమిస్తూ గ్రీవెన్స్ సెల్‌ను BSNL కార్పోరేట్ ఆఫీసు ఏర్పాటు చేసింది. NFTE గుర్తింపులో ఉన్న కాలంలో ఈ గ్రీవెన్స్ సెల్స్ ఏర్పాటు చేయబడ్డాయి. కాని వాటిని వినియోగించుకోవడంలో అశ్రద్ధ వలన, గ్రీవెన్స్ సెల్‌లు జిల్లాలలో మూతబడ్డాయి. జిల్లా కార్యదర్శులు గ్రీవెన్స్ సెల్స్ వినియోగంచుకోనే విధంగా సభ్యులను చైతన్యపర్చాలి.

**TA/STB/40/BSNL TRANFER POLICY / CORR/09/ 77 DATED AT HYD.1 THE 25-06-2011.**

**Sub:-Posting of Staff to un Popular/ needy and Lill manned Rural places.- Reg.**

**Ref:- This office no TA/STB/BSNL.Trf. Policy / Corr/09-38 Dated 19-04-2010.**

During the meeting held with the representatives of recognised union oil 04-06-201.1, the BSNl_ EU demanded for consideration of tranfers in respect of the officials who completed TWO years stay at any station and requested for transfer to his choice of place if official volunteers to forego 'I'A & TP.

The issue has been discussed at length on 04-06-201 1.During the discussions various options have been examined in detail. After examining all the options. it has been mutually agreed that the following Proposals be considered. Accordingly the following guide tines for transfer to rural stations, needy places and unpopular places are given.

I SSAs should identify and notify Rural Station / Places that are un popular and places where from requests are pending.

2. Volunteers may be called for from amongest the Non-Executives who are willing to go to any of the rural / needly excharges / un popular stations without TA/TP.

3. Such Volunteers who have come forward may be brought to the choice stations / requested stations as far as possiable at the earliest after completion of two years stay without TA/TP

This is to facilitate selection of convenient timings to the staff for their movement and in order to facilitate manning of un popular / needy and unmanned Rural places . It will be implemented from all experimental basis for One Year, after which it may be reviewed.

This issues with the approval of competent authority.

## ఉద్యోగులకు కొంత ఐటి ఊరట

ఇక మీదట 5 లక్షల సాంవత్సరిక ఆదాయం పొందే ఉద్యోగులు, ఐటి రిటర్న్సు ఐటి శాఖకు సమర్పించాల్సిన అవసరంలేదు. ఆ మేరకు ఉత్తర్వులు విడుదల అయ్యాయి. యాజమాన్యమే టాక్స్ రికవరీ చేసి, సంస్థకు వివరాలతో సమర్పించటం జరుగుతుంది.

## NEPP నందు పేస్కేలు అప్‌గ్రడేషన్ తిరస్కృతి అన్యాయం

ACR గతంలోని ఎంట్రీల కారణంగా, పేస్కేలు అప్‌గ్రడేషన్ నిలుపుదల చేయటం అన్యాయమైన చర్య. ఈ విషయంలో ఉద్యోగులు చాలా అందోళన చెందుతున్నారు. సుప్రీంకోర్టు జడ్జిమెంటు ప్రకారంగా, ఏవైనా CR ఎంట్రీలు, యావరేజి / పూర్ / ఫెయిర్, వగైరాలు వేసినపుడు, సదరు ఉద్యోగికి తగిన సమయంలో తెలియపర్చాల్సి ఉంది. గతంలో వేసిన ఇలాంటి C/R ఎంట్రీలకు, ప్రాధానత్యవ లేని కారణంగా, అలాంటి ఎంట్రీలు ఉద్యోగికి తెలియపర్చి ఉండలేదు. అలాంటి వాటిని ఈ రోజు NEPP పేస్కేలు అప్‌గ్రడేషన్ విషయంలో DPC పరిగణలోనికి తీసుకొని నిలుపుదల చేయటం కూడదు. కాని చాలా SSAలలో, గతంలోని CR ఎంట్రీలు ఆధారంగా, ప్రమోషన్లు నిలిపివేయటం జరిగింది. అలాంటి కేసులలో, జిల్లా కార్యదర్శులు వెంటనే, వారి చేత అప్పీలు పెట్టించే చర్యలు చేపట్టాలి.

గతంలో ప్రమోషన్‌లు అయిన BCR తీసుకున్న ఉద్యోగులకు, సర్కిల్ ఆఫీసులో చాలా మందికి, పది నుండి పదిహేను వేల రూపాయలు రికవరీ పడ్డాయి. ప్రమోషన్‌ల వలన జీతం రికవరీ కావటం టెలికం ఉద్యోగులకు చరిత్రలో ఇది మొదటిసారి అవుతుంది.

### నూతన ఉత్తర్వులు

### శాటిస్‌ఫాక్టరీ–ACR రిమార్కులు NEPPఅమలు

CGMT - Hyd No.BSNL/AP/SR/Com / BSNLEU/X/KW/Dt.21-06-2011

సర్కిల్ కౌన్సిల్‌లో ఛైర్మన్ తీసుకున్న నిర్ణయానుసారంగా ACR లలో గతంలో వ్రాసిన రిమార్కులు "Satisfactory / Good" అట్టివాటిని NEPP అమలులో యావరేజ్ ఎంట్రీలుగా "Below Bench Mark" గా పరిగణించి, ప్రమోషన్‌ను ఆపివేసిన నాన్–ఎగ్జిక్యూటివ్ ఉద్యోగులకు ACR కాపీలతో తెలియపర్చాలి. అట్టి ఉద్యోగులు సంబంధిత అధికారికి అప్పీలు చేసుకోవాలి. ఆ అప్పీలును నెలలోగా పరిష్కరించాలి. వారం, వారం అమలు రిపోర్టును సర్కిల్ ఆఫీసుకు తెలియపర్చాలి.

కావున జిల్లాకార్యదర్శులు, NEPP ప్రమోషన్, నిలుపుదల చేయబడిన వార్ని గుర్తించి, అప్పీలు చేయించే విధంగా చర్యలు తీసుకోవాల్సి ఉంది.

BE Proud to join member in NFTE Union & Continue to protect the industry which provides us food and dignity in society - OPG.

## టెలిఫోన్ బిల్లుల పంపిణీ మరియు వసూలు

**Lr. BSNL No:2-4/2006 - BSNL TR/ PE. Dt.24-06-2011**

టెలిఫోన్ బిల్లులను లైన్‌స్టాఫ్ ద్వారా పంపిణీ చేసే విధంగా గతంలో తేది. 12-09-2008 తేదీన ఉత్తర్వులు ఇవ్వబడ్డాయి. అందుకుగాను ఇన్‌సెన్‌టివ్, ప్రతి బిల్లు పంపిణీకి రు. 2-00 చొ॥న, ప్రతి బిల్లు వసూలుకు రు. 3-00 చొ॥న చెల్లించబడుతుంది. దీన్ని చాలా సర్కిల్స్ / జిల్లాలు/ విస్తృత ప్రాచారం చేసి, అమలు సరిగా చేయటం లేదు. కావున ఈ ఉత్వర్వులను అమలు పర్చుతూ, జూలై, ఆగష్టు, సెప్టెంబరు నెలలోని, ఎచ్చీవ్‌మెంట్స్‌ను కార్పోరేట్ ఆఫీసుకు ప్రతినెల 15లోగా తెలియపర్చాలని అన్ని సర్కిళ్ళను కోరటమైనది.

## తప్పని సరిగా మారిన ఆధార్ కార్డు 2014 నుండి అమలు

యూనిక్ ఐడెంటి కార్డు – దేశ వ్యాప్తంగా పౌరులకు జారీ చేయాలని, కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. దేశంలో ప్రవేశపెట్టున్న సంస్కరణలో భాగంగానే ఈ ఆధార్‌కార్డు జారీ చేస్తున్నారు. బ్యాంక్‌రుణాలు, పేరు గుర్తింపు ఇక మీదట అన్ని కార్యకలాపాలకు ఈ ఆధార్‌కార్డులు తప్పని సరి చేయడం జరిగింది. ఈ కార్డును తప్పని సరిగా అందరు పొందాల్సిన అవసరం ఉంది.

## అద్దె భవనాల ఖర్చులు నియంత్రించే చర్యలు అవసరము

BSNL కార్పోరేటివ్ ఆఫీసు, న్యూఢిల్లీ గత కొంతకాలంగా అద్దె భవనాలను సాధ్యమైనంత మేరకు, నియంత్రించాల్సిన అవసరం ఉన్నదని, అద్దె రూపంలో సంస్థ నుండి చాలా మొత్తాలు, బయటకు వెళ్లిపోతుందని, ఉత్తర్వుల మీద, ఉత్తర్వులను ఇస్తున్నా, చాలామంది జనరల్ మేనేజర్లు, ఆదిశలో చర్యలు తీసుకోవడంతో విఫలం అవుతున్నారు. జిల్లా కార్యదర్శులు, ఏఏ చోట్ల, అద్దె భవనాలను ఖాళీచేసి, డిపార్ట్‌మెంటు భవనాలను, ఆఫీసులకు మార్చవచ్చునో వెంటనే సర్కిల్, ఆలిండియా యూనియన్లకు తెలియచేయగోర్తున్నాము. ప్రస్తుతం BSNL ఆర్థిక స్థితి, చూస్తే క్యాష్ కలెక్షన్ కన్నా ఆవుట్‌ఫ్లో మొత్తాలు కొంత ఎక్కువగానే ఉన్నాయి. కనుక లాభాలు పెంచే చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.

# ఒక్కసారైనా NFTE సభ్యునిగా ఉండుసోదరా!

పల్లవి : ఒక్కసారైనా - ఒక్క రోజైనా NFTE సభ్యునిగా ఉండు నేస్తమా!
ఆ గొప్పతనం తెలుస్తుంది సోదరా!
ఆ నిబద్ధత తెలుస్తుంది సోదరీ! ॥ఒక్కసారైన॥

1. నిస్వార్థానికి చిరునామా NFTE సోదరా!
దూరదృష్టి, ధృఢ దీక్ష మన అందరి రక్షణ
హక్కుల రక్షణకై ముందుండే సంఘం
సమస్యల సాధనకై పోరాడే జెండా మనది ॥ఒక్కసారైన॥

2. పోరాటాలకు పుట్టినిల్లు NFTE సోదరా!
BSNL అభివృద్ధికి - అంకితమైన సంఘం
ప్రైవేటీకరణను ఎదిరించే సత్తా ఉంది
కార్మికుల సంక్షేమమే NFTE లక్ష్యమూ ॥ఒక్కసారైన॥

3. మాటమీదనిలబడటం NFTE నైజంరా!
ఉద్యోగుల హక్కులకై అలుపెరుగని పోరాటం
సమసమాజ నిర్మాణమే NFTE ఆశయం ॥ఒక్కసారైన॥

4. తల్లిలాంటి NFTE పాలుతాగిన బిడ్డలంతా
అదో ఇదో కారణాన దూరమైన మిత్రులంతా
తల్లి ఒడిలో చేరుటకై కదిలిరండి మీరంతా
NFTE సంఘాన్ని ఎన్నికల్లో గెలిపిద్దాం!మనమంతా ॥ఒక్కసారైన॥

కీర్తిశేషులు : **కా॥ గుండవరపు సుబ్బారావు,** T S(O)

## ప్రొఫెసర్ జయశంకర్ గారికి జోహార్లు

టి.ఆర్.ఎస్ రూపకర్త - తెలంగాణ ఉద్యమ సిద్ధాంతకర్త-ప్రొపెసర్ జయశంకర్ గారి ఆకస్మిక మృతికి NFTEAP సర్కిల్ యూనియన్ - ప్రగాడ సంతాపం తెలియచేస్తుంది.

**జిల్లా కార్యదర్శులు - CWC భోపాల్ నిర్ణయాలు అమలు పర్చండి**

1) బ్రాంచి సర్వసభ్య వార్షిక సమావేశాలు జూన్ నెలలోగాను, గడువు తీరిపోయిన జిల్లా వార్షిక సమావేశాలు జూలై నెలలోగా జరపాలి.

2)యూనియన్ ఆర్గనైజేషన్ ఫండు వసూలుకు చర్యలు తీసుకొని యూనియన్ ఆర్థిక పరిపుష్టికి దోహదపడాలి.

## జనరల్ మేనేజర్లు కంపెనీ యాజమానులా! లేక ప్రతినిధులా!

తాము BSNL కంపెనీ యాజమానులం అనే భావనను అధికారులు మనసులోనుంచి తుడిపెయ్యాలి-వేమము ఈ కంపెనీని సక్రమంగా నడవటానికి నియమించబడిన ప్రతినిధులం అనే భావన కల్గి ఉండాలి. అప్పుడే జనరల్ మేనేజర్లు యాజమాన్య బాధ్యతలను సక్రమంగా, పారదర్శకంగా నిర్వహించగలరు. కంపెనీ అభివృద్ధికి బాటలు వేయగలరు. కాని కొంతమంది జనరల్ మేనేజర్లు వారి నిర్లక్ష్యం, మొండివైఖరి మరియు అలక్ష్య విధానం వలన, ఉద్యోగులలో అశాంతి పెరిగిపోయి, పని సంస్కృతి మరుగునపడి, సంస్థ నష్టాల బారి నుండి కోలుకోలేని పరిస్థితులు ఏర్పడుతున్నాయి.

**ఉదాహరణ:** జనరల్ మేనేజరు వరంగల్లు- బదిలీలలో పారదర్శకతను పాటించకుండా, ఏకపక్షంగా, పక్షపాత-రిక్వెష్టు బదిలీలను పాలసీకి విరుద్ధంగా ఇవ్వటం జరిగింది. ట్రాన్స్‌ఫర్ పాలసీ ననుసరించి రిక్వెష్టు బదిలీలుకు, సబ్‌స్టిట్యూట్ పోస్టింగులు లేవు. ఖాళీలు ఉన్న చోటికు రిక్వెష్టు బదిలీలు ఇవ్వాల్సి ఉంది. CGMT చేత గుర్తింపబడిన అన్-పాపులర్ స్టేషన్‌ల నుండి, టెన్యూర్ అయిన వార్కి బదిలీలు ఇచ్చేపుడు వారి బదులుగా ఆప్షన్‌లను పిల్చి, బదిలీలు చేయాలి. కాని వరంగల్లు జనరల్ మేనేజర్లు గారు, ఎవరికి అర్థం కాకుండా రిక్వెష్టు బదిలీలు, టెన్యూర్ స్టేషన్‌ల నుండి ఉన్న రిక్వెష్టు బదిలీలను ఒకే లిష్టు ద్వారా, ఆప్షన్‌లను కేవలం 3 రోజుల వ్యవధిలో పిల్చి, ఫైనల్ చేయటం జరిగింది. ట్రాన్స్‌ఫర్ పాలసీ ప్రకారంగా, బదిలీలు ప్రక్రియ, ఏప్రిల్ మాసంలోగా పూర్తి చేయాల్సి ఉండగా, మే చివరివారం జూన్ నెలలో కూడా బదిలీలు ఇస్తూ, ఉద్యోగులను అశాంతికి గురి చేయటం వారి విజ్ఞతకు సరైనది కాదు.

**అదిలాబాద్** : ట్రాన్స్‌ఫర్ పాలసీని పాటించటంలో, స్వంత సిద్ధాంతం పాటించి, 58 సం॥లు నిండిన ఉద్యోగికి, రిక్వెష్టు బదిలీని ఇవ్వ నిరాకరించటం ఏ పాటి నీతో వారికే తెలియాలి.

**ఆలిండియా కార్యవర్గ సమావేశాలు**

2011, అక్టోబర్ 15నుండి 17 వరకు

కోయంబత్తూరులో ఆలిండియా యూనియన్ కార్యవర్గ సమావేశాలు జరపటానికి, తమిళనాడు సర్కిల్ యూనియన్ ఆంగీకరించింది.

Editor, Printer & Publisher K. Anjaiah for BSNL Workes, A.P. Circle, Telecom House, 3-4-1013/9, Barkatpura, Hyderabad - 500 027, Printed at Planographers, Hyderabad - 500 001. Copies : 8,000